కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 15 మే 2025
సంపుటి: 15, సంచిక: 38, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



## సీజేఐ గవాయ్ ప్రమాణ స్వీకారం

హాజరైన ప్రధాని, కేంద్ర మంత్రులు

2



2

## నేటి నుండి... కాళేశ్వరం పుష్కరాలు

12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం



## భారత్‌కు పాక్ లేఖ

సింధూ జలాల ఒప్పందాన్ని పునఃపరిశీలించండి

న్యూఢిల్లీ మే 14 (నిఘా న్యూస్) సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన ..మిగతా 2లో



2

## కౌంటర్ డ్రోన్ 'భార్గవాస్త్ర'

సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి
ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు

# నేతలకు జీ హుజూర్ అంటే...
# జైలు తప్పదు

## నాణ్యత విషయంలో అధికారులు రాజీ పడితే శిక్షలు తప్పవు



- గాడిద చేసే పని గాడిదే చేయాలి, కుక్క చేసే పని కుక్కనే చేయాలి
- గత ప్రభుత్వం జేబులు నింపుకోవడానికే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టింది
- నాణ్యత లేక పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు
- గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం
- తెలంగాణ లిపునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి
- జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేసిన రేవంత్

హైదరాబాద్ మే14(నిఘా న్యూస్) గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యత విషయంలో అధికారులు రాజీ పడవద్దని రాజీ పడితే జైలు తప్పదని ఆయన హెచ్చరించారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని, తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల వీరీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం, ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం ..మిగతా 2లో



## టీడీపీ పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం

మూడుసార్లు ఒకే పదవిలో ఉన్నవారికి ఉద్వాసన

ఆరేళ్లుగా ఉన్న పార్టీ మండల అధ్యక్షుల మార్పు

అమరావతి మే14(నిఘా న్యూస్) టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సాయంత్రం అమరావతిలో జరిగిన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీకి చెందిన ఒకే పదవిలో మూడుసార్లు కంటే ఎక్కువ ఉండరాదన్న పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ నారా లోకేష్ ప్రతిపాదనకు తెలుగుదేశం పొలిట్ బ్యూరో ఓకే చెప్పింది. మూడు పర్యాయాలు ఆరు ఏళ్లుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుల్ని మార్చాలని నిర్ణయించారు. మూడు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షులుగా చేసిన వారికి ఆ పైస్థాయి పదవి లేదా ఇతర సమాంతర ..మిగతా 2లో



2

## ఇజ్రాయెల్ దాడుల్లో ... 48 మంది గాజా పౌరుల మృతి

## స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్న బలూచిస్థాన్

70 ఏళ్లుగా బలుచిస్తాన్‌ను వేధిస్తున్న పాక్
భారత్‌తో యుద్ధం నేపథ్యంలో బలూచిస్తాన్ ఆర్మీ నిర్ణయం
రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం



2

## సహ చట్టం కమిషనర్ల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ మే14 (నిఘా న్యూస్) కొత్తగా నియమితుల్కైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్రమాణస్వీకారం చేసారు. వీరిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు.





## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

హైదరాబాద్ మే 14 (నిఘా న్యూస్) జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి రెవెన్యూ సదస్సులు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు కసరత్తు చేపట్టింది. రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2వ తేదీ నుంచి భూ భారతి చట్టంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో గత నెల 14వ తేదీన భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత ప్రారంభించుకోవడం జరిగిందని , అదేనెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 5వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 28 జిల్లాల్లోని ..మిగతా 2లో

## వరంగల్ కోటకు అందాల కోరతి

సాంప్రదాయ చీర కట్టులో బతుకమ్మ ఆడిన మగువలు
వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన




వరంగల్ మే14 (నిఘా న్యూస్) మిస్ వరల్డ్ కంటెస్టంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు ..మిగతా 2లో



2

## టీపీసీసీ మహేష్ గౌడ్‌కు బంధుప్రీతి

మేము కుటుంబాలను వదిలేసి రోడ్డుమీదికి వస్తే
ఆయన కుటుంబ సభ్యులకే ప్రాధాన్యత ఇస్తున్నారు
గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన



# సీజేఐ గవాయ్ ప్రమాణ స్వీకారం

## హాజరైన ప్రధాని కేంద్ర మంత్రులు

న్యూఢిల్లీ మే14 (నిఘా న్యూస్) న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న



విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడిరది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ విరీడియా ఎ÷%-%లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.



# వరంగల్ కోటకు అందాల హారతి

**మొదటి పేజీ తరువాయి...**

చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు. అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



# కౌంటర్ డ్రోన్ 'భార్గవాస్త్ర'

### సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి

### ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు

న్యూఢిల్లీ మే14 (నిఘా న్యూస్) దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడిరది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడిరచారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు. ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది. మొదటి అంచెలో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి 20 మీటర్ల పరిధిలోని డ్రోన్ల గుంపును నాశనం చేస్తాయి. రెండో అంచెలో ఉండే గైడెడ్ మైక్రో క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదిస్తాయి. తక్కువ ఖర్చుతో, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 'భార్గవాస్త్ర' సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులోని పర్వత ప్రాంతాలు, కొండల ప్రదేశాల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ వెల్లడిరచింది. ఆత్మనిర్భర్ కార్యక్రమంలో దీన్ని కీలక పరిణామంగా భావిస్తున్నారు.

### నేతలకు జీ హుజూర్ అంటే...

# జైలు తప్పదు

**మొదటి పేజీ తరువాయి...**

వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టుకుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా

# రెవెన్యూ సదస్సులు

**మొదటి పేజీ తరువాయి...**

28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా మండలాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే నెల 2వ తేదీ నుంచి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులకు నిర్దేశిత గడువు పెట్టుకొని భూ భారతి చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

# టీడీపీ పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

పదవి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. నెలకో సంక్షేమ పథకం అమలు చేసేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం చేసింది. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు కడపలో మహానాడు నిర్వహణకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఈ నెల 27న చంద్రబాబు నామినేషన్ దాఖలు చేయనున్నారు. పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఫీుభావం గా 16, 17, 18 తేదీల్లో తిరంగా ర్యాలీలు నిర్వహుచాలని పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి అన్ని నియోజకవర్గాల్లో తిరంగా ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన వారి కుటుంబాలకు భీమా త్వరగా అందేలా చర్యలకు నిర్ణయం చేశారు. మహానాడు లోగా పార్టీ సంస్థాగత ఎన్నికలు, కమిటీలు పూర్తి చేయాలని నిర్ణయించారు. దాదాపు మూడు గంటలపాటు సాగిన పొలిట్ బ్యూరో సమావేశంలో 12అంశాలపై చర్చుచారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ అమరులకు సంతాపం తెలిపింది. టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశ నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు విరీడియాకు వెల్లడిరచారు. ఇటీవల చనిపోయిన పార్టీ నేతలు శ్రేణులకు పొలిట్ బ్యూరో నివాళులర్పించింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన ప్రధాని మోదీ, త్రివిధ దళాలకు పొలిట్ బ్యూరో అభినందిస్తూ తీర్మానం చేసింది. పద్మభూషణ్ అందుకున్న పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. కడపలో తొలిసారి నిర్వహించే మహానాడుకు ఎంతో ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. తక్కువ సమయమే ఉన్నా ఎవరికీ ఏ లోటూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు చెప్పారు. శతాబ్దాల రాయలసీమ సమస్యల పరిష్కారానికి మహానాడు వేదిక కానుందన్నారు. కడప గడ్డపై యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలుకు మహానాడు నాంది పలకనుంది. లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీతో మహానాడు నిర్వహణపై ముఖ్యమంత్రి



చంద్రబాబు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు. లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని నిర్ణయించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాదికి సరిపడా సంక్షేమ క్యాలెండర్ విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. జూన్ 12న ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు ఫించన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు గత ప్రభుత్వం నిలుపుదల చేసిన ఫించన్లు పునరుద్ధరిం చాలని నిర్ణయించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ 12న ప్రారంభించాలని నిర్ణయించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు నెలల్లో ప్రారంభించేలా చర్యలకు నిర్ణయించారు.

### టీపీసీసీ

# మహేష్ గౌడ్‌కు బంధుప్రీతి

### మేము కుటుంబాలను వదిలేసి రోడ్డుమీదికి వస్తే

### ఆయన కుటుంబ సభ్యులకే ప్రాధాన్యత ఇస్తున్నారు

### గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన

హైదరాబాద్ మే 14(నిఘా న్యూస్) కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ గాంధీ భవన్ లోని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చాంబర్ ఎదుట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు బుధవారం నిరసన చేపట్టారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో మహిళా నాయకులు ఆందోళనకు దిగారు. పార్టీకి అండగా నిలిచిన మహిళా నేతలకు గౌరవం లేకుండా, పదవులు, ప్రభుత్వం, కార్పొరేషన్ లలో ఉన్నతస్థానాలు పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ బంధువులకే కేటాయిస్తున్నారంటూ ఆరోపించారు. పలు సంవత్సరాలుగా కుటుంబ బాధ్యతలను పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేస్తున్న తమకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇజ్రాయెల్ దాడుల్లో ... 48 మంది గాజా పౌరుల మృతి

గాజా మే14 (నిఘా న్యూస్) పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరిల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడిరచారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్-అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం. మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.

### భారత్‌కు

# పాక్ లేఖ

**మొదటి పేజీ తరువాయి...**

పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

# నేటి నుండి కాళేశ్వరం పుష్కరాలు

### 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు

### పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

కాళేశ్వరం మే14 (నిఘా న్యూస్) జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు. పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్టం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్‌ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్న బలూచిస్థాన్

### 70 ఏళ్లుగా బలుచిస్తాన్‌ను వేధిస్తున్న పాక్

### భారత్ తో యుద్ధం నేపథ్యంలో బలూచిస్తాన్

### ఆర్మీ నిర్ణయం

### రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం



న్యూఢిల్లీ మే14 (నిఘా న్యూస్) పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్ ఇచ్చింది. ఓవైపు భారత్‌తో పాక్ యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ, తాము పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటించుకుంది. తమకు తామే స్వతంత్ర దేశంగా ఏర్పడినట్టు వెల్లడిరచింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నామని రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం ఫొటోలు జాతీయ చిహ్నం జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తుంది బలూచిస్థాన్ 70 ఏళ్లుగా బలూచిస్తాన్ ప్రజలను పాక్ అణచివేస్తుందంటూ ప్రధాని మోడీకి, ఐక్యరాజ్యసమితికి బలూచ్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఖ రాసింది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని అందులో పేర్కొంది. భారత్ సహా ఇతర దేశాలు తమ ఎంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది.

## మేధావుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షు రాలిగా రమాదేవి



**హైదరాబాద్, మే 14 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మేధావుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జాతీయ బిసి మహిళ సంక్షేమ కన్వీనర్, బిసి జాతీయ మహిళా ఉత్తమకారిణి గుండ్రెడ్డి రమాదేవిని బుధవారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎంపిక చేసినట్లు ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ తెలిపారు. రమాదేవి మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, ముందుండి నిరుపేదలకు సేవలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్ తోపాటు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవి నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి



**హబ్సిగూడ, మే 14 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని నవరంగ్ గూడా వాసవి నగర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు జలమండలి అధికారులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ స్థానికులతో కలిసి పర్యటించారు. ఆకారపు అరుణ్ పటేల్ చొరవతో నవరంగ్ గూడ లైన్, వాసవి నగర్ స్ట్రీట్ నెంబర్ 3, 4లలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం వాటర్ వర్క్ అధికారులతో పర్యటించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో పూర్తిచేయడానికి పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, ఇన్స్పెక్టర్ కిషన్, సీనియర్ కాంగ్రెస్ బిళ్ళకంటి యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, జంగీర్, లక్ష్మి, పాషా, లింగ రెడ్డి, సంపత్, నగేష్, ప్రేమలత కాలనీవాసులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



**ఇల్లందు, మే14 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ సంగినేని గట్టయ్య -విజయల కుమారుడి వివాహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య - లక్ష్మి దంపతులు హాజరై నూతన వధూవరులైన చంద్రశేఖర్- చందన లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోరం సురేందర్, నియోజకవర్గ నాయకులు మదుగు సాంబమూర్తి, చల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల మట్టి అక్రమ తరలింపు



**నారాయణపేట, మే 14 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని అక్రమంగా రాత్రి వేళలో నల్ల మట్టి చెరువుల నుండి మట్టి అక్రమ వ్యాపారులు ఇటుక బట్టి యజమానులకు తరలిస్తున్నారు. సంబంధించిన అధికారి నిర్లక్ష్యం వల్లనే రాత్రి వేళలో నల్ల మట్టి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. కృష్ణ మండల అధికారి ఎంపీడీవో ను వివరాలు అడిగినా సరైన సమాధానం అందడం లేదు. కృష్ణ మండలంలోని ఇటుక బట్టీలపై నిఘా పెట్టవలసిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ



**ఇల్లందు, మే 14 (నిఘా న్యూస్):** ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ మహిళలకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి సత్యంధర్, నాగరాజు పాల్గొన్నారు.

### అందాల పోటీలు కాదు...

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్, మే 14 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలను ప్రారంభించడం మానుకొని రైతుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గంలో ఇల్లంతకుంట మండలం కనపర్తి గ్రామంలో అకాల వర్షం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన మండిపడ్డారు.

రైతులు పూర్తిస్థాయిలో కోతలు జరిగినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటనీ, రైతుల కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి బోగస్ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. రైతులు పండించిన పంటలకు బోనస్ ఇవ్వడం పక్కన పెడితే కనీసం కొనుగోలు చేసే దుస్థితి కూడా లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి నష్టం వచ్చిన పరవాలేదని కెసిఆర్ ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు.

అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలలో ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొత్తం తడిసి రైతన్నలు ఏడుస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని రైతులు రోడ్లపైనే ఆరబోస్తున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

### అప్పు పుట్టని రాష్ట్రానికి

# అందాల పోటీలు అవసరమా

**జల్పల్లి మున్సిపల్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్**



**మహేశ్వరం, మే 14(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రూ. 200 కోట్ల వంటి భారీ మొత్తాన్ని అందాల పోటీల కోసం ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని జల్పల్లి మున్సిపాలిటీ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ ప్రశ్నించారు. మిస్ వరల్డ్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి గ్లోబల్ గుర్తింపు వస్తుందని ప్రభుత్వం వాదిస్తోందన్నారు. కానీ ఈ గుర్తింపు ఎవరి కోసం సామాన్య ప్రజలకు దీని వల్ల ఏ ప్రయోజనం చేకూరుతుంది ఈ భారీ వ్యయంతో రైతులకు సాగునీరు, విత్తనాలు, రుణమాఫీ వంటి సాయం అందించవచ్చన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని ముఖ్యమంత్రి స్వయంగా అంగీకరించారన్నారు. అలాంటప్పుడు, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి డబ్బు లేదని చెప్పి, అందాల పోటీలకు కోట్లు ఖర్చు చేయడం న్యాయం కాదని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలను ఆపడానికి, తాగునీటి సమస్యను పరిష్కరించడానికి, విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయడానికి ఈ నిధులను ఉపయోగించాలని డిమాండ్ చేశారు. రూ. 200 కోట్లను పాఠశాలల ఆసుపత్రుల నిర్మాణానికి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ కు వినియోగించాలని కోరారు. ఈ అందాల పోటీలతో తెలంగాణకు ఏ విధంగా లాభం చేకూరుతుందో తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన జవాబు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం అందాల పోటీల కంటే, స్థానిక కళాకారులకు, చేనేతకారులకు, గిరిజన సంస్కృతికి అంతర్జాతీయ వేదిక ఇస్తే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నిజమైన ప్రయోజనం చేకూరుతుందన్నారు.

## శైలజ ఈశ్వరకు డాక్టరేట్ ప్రధానం



**పటాన్‌చెరు, మే 14 (నిఘా న్యూస్):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆంగ్లం, ఇతర భాషల విభాగం పరిశోధక విద్యార్థిని శైలజ ఈశ్వర డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'అనితారావు బాదామి, ఉమా పరమేశ్వరన్ ఎంపిక చేసిన నవలల్లో దయాస్పోరిక్ థీమ్ ల అధ్యయనం' అనే అంశంపై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న జీఎస్ హెచ్ఎస్ ఆంగ్లం, ఇతర భాషల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. జోసెఫ్ జయకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఈశ్వర సిద్ధాంత వ్యాసం ప్రఖ్యాత దక్షిణాసియా-కెనడియన్ రచయితల రచనలలో డయాస్పోరా, సూక్ష్మ సాంస్కృతిక, మానసిక కోణాలను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ అధ్యయనం స్థానభ్రంశం, గుర్తింపు, సాంస్కృతిక సంకరత, నోస్టాల్జియా, అంతర్-తరాల సంఘర్షణ వంటి ఇతివృత్తాలతో విమర్శనాత్మకంగా నిమగ్నమై, వలస రాజ్యాల అనంతర, దయాస్పోరిక్ సైద్ధాంతిక చట్రాల ద్వారా తాజా అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. డాక్టర్ శైలజ వైవా వోస్ పరీక్షను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డి. మురళీ మనోహర్ సమక్షంలో నిర్వహించినట్టు తెలిపారు. డాక్టర్ శైలజ ఈశ్వర సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాపరమైన నైపుణ్యం, పరిశోధన ఆధారిత ఆవిష్కరణలకు మద్దతు ఇస్తూ, పరిశోధక విద్యార్థులు తమ రంగాలను అన్వేషించడానికి, కొత్త వాటిని సృష్టించడానికి, అర్థవంతంగా సహకరించడానికి ఒక శక్తివంతమైన వాతావరణాన్ని గీతం పెంపొందిస్తోందని తెలియజేశారు.

## సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు





**ఉప్పల్, మే 14(నిఘా న్యూస్):** ఈనెల 20వ తేదీన నిర్వహించ తలపెట్టిన అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, ఏఐటియుసి బీఆర్టీయూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సిఐటియు కార్యాలయం వద్ద పోస్టర్ ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చ లేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల అమలును అడ్డుకునేందుకు భారత దేశంలోని యావత్ కార్మికవర్గం మే 20 సమ్మెకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ సార్వత్రిక సమ్మె చేపట్టినట్టు తెలిపారు. కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుడు కూడా కార్మికులకు చట్టాలు అరకొరగా మాత్రమే అమలు జరిగేవని, ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన తర్వాత భారతీయ కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జీ వెంకన్న, వెంకటేష్, పట్టాభి రామయ్య, ఏఐటీయూసీ నాయకులు జగ్గారెడ్డి, బి ఆర్ టి యు నాయకులు సంపత్ కుమార్, రాజ్ కుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి**



**ఉప్పల్, మే 14 (నిఘా న్యూస్):** గతంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా, ఉప్పల్ వాసుల కష్టాలు తీరలేదు. నియోజకవర్గానికి నిధులు తేలేదు. అభివృద్ధి పనులను చేపట్టలేదు. నాడు మల్కాజ్‌గిరి ఎంపీగా, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారు. ఉప్పల్ డివిజన్‌లోనూ కార్పొరేటర్ రజితా రెడ్డి ఆధ్వర్యంలో పెండింగ్ పనులకు సైతం అనుమతులు రావడంతో పాటు వేగంగా పనులు జరుగుతున్నాయి. ఉప్పల్ అభివృద్ధి కోసం రూ. 10కోట్ల ప్రత్యేక ఫండ్ ఇవ్వగా ఆ తర్వాత జంక్షన్ల అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఉప్పల్ లో రూ. 27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఉప్పల్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యకు చెక్ పెట్టేందుకు రూ. 4కోట్ల నిధులు మంజూరు చేశారు. ఉప్పల్ డివిజన్ లో చాలా రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్న ఆనంద్ నగర్ కాలనీ, పద్మావతి కాలనీ, సెవన్ హిల్స్ కాలనీ, వెంకటేశ్వరకాలనీ వాసుల ఇబ్బందులకు రూ. 4 కోట్ల నిధులతో చేపట్టే పనులతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ రజితా రెడ్డి, వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు సత్యనారాయణ, ఏఎమ్‌హెచ్‌ఓ రంజిత్, మోదుగు మోహన్ రెడ్డి పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బకారం లక్ష్మణ్ సెవెన్ హిల్స్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహచారి అంజి రెడ్డి బాను ప్రకాష్, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, ఎల్లయ్య సత్తయ్య, తుమ్మల దేవేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సాంబశివుడు, బోడిగా మల్లేష్ గౌడ్, మురళి అంజయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

**పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ?**

**బొల్లం మల్లయ్య యాదవ్**


**అనంతగిరి, మే 14 (నిఘా న్యూస్):** మండలం పరిధిలోని మొగలాయికోట గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరమశివుని అనుగ్రహంతో ప్రజలు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. ప్రతిష్ట మహోత్సవంలో ప్రజలు తండోపతండాలుగా ఆలయాల జరిగే ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. గ్రామం అంతా హర హర మహాదేవ శంభో శంకర కీర్తనలతో మార్మోగి పోయాయి. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగలాయికోట మాజీ సర్పంచ్ పొరల్ల ఉమా సత్య నారాయణ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోంద్రు వెంకటరత్నం శింగారెడ్డి నారాయణరెడ్డి ఎస్ అప్పిరెడ్డి అల్లేబోయిన శివ నూకల శీను పోల్లా పూర్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులుగా రాజశేఖర్



**వరంగల్, మే 14 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా 12 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు బాసాని కరుణాకర్ ను వరంగల్ జిల్లా అధ్యక్షులుగా 13 వ డివిజన్ వీవర్స్ కాలనీకి చెందిన దాసరి రాజశేఖర్ ను మంత్రి కొండా సురేఖ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ బుధవారం నియామకపత్రాలు ఇవ్వడం జరిగింది. చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖనియామక పత్రాన్ని అందజేశారు. మాపై నమ్మకం తో ఈ పదవిని ఇచ్చిన గూడూరు శ్రీనివాస్ కి, ఈ పదవి రావడానికి సహకరించిన చిప్ప వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మీ నమ్మకాన్నీ వమ్ము కానీయకుండా చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు సక్రమంగా అందేలా చూస్తామని హామీనిచ్చారు.

## సహ చట్టం కమిషనర్ శ్రీనివాస్ ను సన్మానించిన టీజేఎస్



**హైదరాబాద్, మే 14 (నిఘా న్యూస్):** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు పీ.వీ. శ్రీనివాస్ ను తెలంగాణ జన సమితి నేతలు కలిసి అభినందించారు. అబిడ్స్ లోని మోజంజాయి మార్కెట్లో గల సమాచార శాఖ కార్యాలయంలో పూల బొకే ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య మాట్లాడుతూ పి వి శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమించడం అభినందనీయమని అన్నారు. పి.వి. శ్రీనివాసులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బీసీ జన సమితి అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, లక్ష్మణ్, కోశాధికారి సురేష్ కుమార్, నాయకులు అనిల్ సేల్, కెవి తదితరులు పాల్గొన్నారు.





ఉప్పల్ 10వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు జన్మదినం సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ని కలిసి పిల్లి నాగరాజు ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాగిరి లక్ష్మారెడ్డి లను కలిసి జన్మదినోత్సవ సందర్భంగా పిల్లి నాగరాజు కలిసి వారి ఆశీస్సులు పొందారు.

– ఉప్పల్, మే 14 (నిఘా న్యూస్):

## మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే వంశీకృష్ణ భేటీ



**విశాఖపట్నం, మే 14 (నిఘా న్యూస్):** విశాఖ నగర జనసేన అధ్యక్షుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అమరావతిలో బుధవారం మంత్రి లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. తమ నియోజకవర్గంలో పలు సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని మంత్రి లోకేష్ సూచించారని తెలిపారు.

## ఇల్లందు తెలుగుదేశం నూతన కార్యవర్గం



**ఇల్లందు, మే 14 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఇమామ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ అధ్యక్షునిగా పాలముల బాలకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులుగా దాసరి గోపాలకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శిగా దేశావత్ శ్రీహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీకి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. నారా చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో బలోపేతం అవుతుందని తెలుగుదేశం పార్టీ తెలంగాణలో తిరుగులేని పార్టీగా నిలిచిపోతుందనీ అన్నారు. ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ తరపున పోరాటం చేస్తామని అన్నారు.

## రైల్వే వినియోగదారుల కమిటీ సభ్యుల నియామకం

### నాగేశ్వరావు, వెంకట రంగయ్యలకు అవకాశం





**నంద్యాల, మే 14 (నిఘా న్యూస్):** ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నమ్ముకున్న వారి వద్దకే పదవులు వస్తాయనే ఇక్కడి ప్రచారంను నిజం చేస్తూ బుధవారం భారత ప్రభుత్వం రైల్వే సికింద్రాబాద్ జోనల్ వినియోగదారుల కన్సటేటివ్ కమిటీ మెంబర్లుగా నందికొట్కూరుకు చెందిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి ముఖ్య అనుచరులు, మాజీ జడ్ పి టీ సి ఎ. నాగేశ్వరావు, నంద్యాలకు చెందిన ఎ. వెంకట రంగయ్యలను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను పరిగణలోకి తీసుకొని నాగేశ్వరావు, వెంకట రంగయ్యలను నియమిస్తూ కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జోనల్ రైల్వే వినియోగదారుల కన్సటేటివ్ కమిటీ సభ్యులుగా నియమించేందుకు సహకరించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి లకు నాగేశ్వరావు, వెంకటరంగయ్యలు ధన్యవాదములు తెలిపారు.

## జీతం రాక మనస్థాపానికి గురై యువకుని మృతి



**తూప్రాన్, మే 14 (నిఘా న్యూస్):** ఇరిగేషన్ శాఖలో ఉద్యోగరీత్యా గత పది సంవత్సరాలుగా పనిచేస్తూన్న మోడబోయిన రామకృష్ణ (35) గత ఆరు నెలల నుండి జీతం రాకపోవడంతో ఉద్యోగం చేస్తున్న సదరు వ్యక్తి, కుటుంబ సభ్యులు వెళ్లి కార్యాలయంలో అడగగా మీరు లోను తీసుకోవడం వలన జీతం డబ్బులు కట్టయి పోతున్నా యనిపై అధికారులకు తెలిపినారు. దీనిపై మనస్థాపానికి గురై ఎవరు లేని సమయంలో ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తన భార్య పేర్కొంది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని కేసు నమోదు చేసుకోవడం జరిగింది.

### ముషీరాబాద్‌లో.. మీడియా పేరుతో...

# టౌన్ ప్లానింగ్ వసూళ్లు

- చేతికి మట్టి అంటకుండా దళారుల మధ్యవర్తిత్వం
- లక్షల్లో వసూళ్లు చేస్తున్న కేటుగాళ్లు
- లబోదిబోమంటున్న భవన నిర్మాణ యజమానులు
- జనవాసాల మధ్య సెల్లార్లు, విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు





**హైదరాబాద్, మే 12(నిఘా న్యూస్):** నగర నడిబొడ్డున ఉన్న ముషీరాబాద్ నియోజకవర్గం లోని డివిజన్ల పరిధిలో అక్రమ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపడుతున్న జిహెచ్ఎంసి సర్కిల్–15 టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. నియోజక వర్గంలోని ముషీరాబాద్, రాంనగర్, అడిక్ మెట్, గాంధీనగర్, భోలక్ పూర్, కవాడీ గూడ డివిజన్లో పరిధిలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది బిల్డర్లు, భవన యజమానులు జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా భవన నిర్మాణాలను చేపడుతున్నారు. సదరు బిల్డర్లు, భవన యజమానులు జి ప్లస్ టూ పర్మిషన్ తీసుకుని ఐదారు అంతస్తుల భవనాలను ఆపై పెంట్ హౌస్ లను నిర్మిస్తున్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తవ్వకాలు చేపడుతున్నారు. అదేవిధంగా ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా భవనాలను రోడ్డుపైకి జరిగే నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాహనాల కోసం వదలాల్సిన పార్కింగ్ స్థలాల్లో సైతం వీరు నిబంధనల విరుద్ధంగా గదులను నిర్మిస్తున్నారు. జనవాసాల నడుమ సెల్లార్ తవ్వకాలు జరుగుతుండడంతో చుట్టుపక్కల ఇండ్లు, భవనాలు దెబ్బ తింటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అదే విధంగా రోడ్డుపైకి జరిగి పార్కింగ్ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వారు అంటున్నారు. ప్రధానంగా రాంనగర్, పద్మ కాలనీ, అడిక్ మెట్, లలితా నగర్, గాంధీనగర్, చిక్కడపల్లి, బాగ్ లింగం పల్లి, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జి ప్లస్ టు అనుమతి తీసుకుని బిల్డర్ లు, భవన యజమానులు బహుళ అంతస్తుల భవనాలను, ఆపై పెంట్ హౌస్‌లను నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా రాత్రి వేళల్లో సెల్లార్ తవ్వకాలు జరుపుతున్నారని, దీంతో తమకు నిద్రలు కరువవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి ముషీరాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు, ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కు ఫిర్యాదులు చేసిన ఎవరూ పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, దళారుల అండదండలతోనే ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. తాము అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులు, దళారులు జోక్యం చేసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణాలపై చర్యలు చేపట్టకుండా వారిపై తీవ్ర స్థాయిలో వత్తిడి తేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. బిల్డర్లు, భవన యజమానులు టౌన్ ప్లానింగ్ అధికారులకు మధ్య స్థానిక ప్రజా ప్రతినిధులు, దళారులు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ ఈ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని వారంటున్నారు. ముందుగానే స్థానిక ప్రజా ప్రతినిధులు, దళారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు, భవన యజమానుల వద్ద భారీ ఎత్తున డబ్బులు తీసుకుని, అందులో కొంత మొత్తం టౌన్ టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ లకు ముట్టజెప్పి పనులు కానిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మీడియా పేరు చెప్పి కూడా మీరు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## టీకాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

**డాక్టర్ రూబియ నాజీన్**



**తాండూరు, మే 14 (నిఘా న్యూస్):** చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతో వారికి భవిష్యత్తులో తదితర రోగాలు దరి చేరవని యాలాల మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ రూబియ నాజిన్ స్పష్టంగా వివరించారు. తదితర రోగాలు సంక్రమించిన కానీ దాని ప్రభావం శరీరంపై చూపించలేదని చిన్నారుల తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. యాలాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ రూబియ నాజిన్ యాలాల మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కార్యకర్త లక్ష్మి నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలో 7 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రతి బుధవారం, శనివారం చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ఉన్న చిన్నారులకు చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించాలని కోరారు. వ్యాధి నిరోధక టీకాలతో చిన్నారులకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి స్పష్టంగా వివరించారు. చిన్నారులకు టీకాలు ఇస్తే జ్వరం వస్తదనే అపోహలను మదిలో నుంచి తొలగించుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త సులోచన ఉన్నారు.

## మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు




**వలిగొండం, మే 14(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బిజెపి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత కార్మిక చట్టాలు రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం జరిగిందని వాటి రద్దుకై ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.

బుధవారం వలిగొండ పాత ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద సమ్మె వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు బ్రిటిష్ ప్రభుత్వ అధికారుల ఉన్న కాలంలో తన ప్రాణాలను త్యాగం చేసి కార్మిక చట్టాలను తీసుకురావడం జరిగింది. కార్మికుల సంఘం పెట్టుకునే చట్టం, కనీస వేతనాలు చట్టం, పీఎఫ్ ఈఎస్ఐ చట్టం, రోజుకు పని గంటల చట్టం, అనేక చట్టాలు బ్రిటిష్ కాలంలో తీసుకురావడం జరిగింది. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను 29 చట్టాలను రద్దు చేస్తూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగింది. కోడ్ ల వల్ల కార్మికులు వందమంది ఉంటేనే సంఘం పెట్టుకునే చట్టంను తీసుకురావడం జరిగింది. దీనివల్ల చిన్న తరహా పరిశ్రమలో పనిచేసే కార్మికులు మన దేశంలో లక్షలాది మంది ఉన్నారు. వారు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోయింది, రోజుకు8గంటలపని విధానం బదులు 12 గంటలవి దానం రాబోతున్నది .కావున ఈ లేబర్ కోడ్ ల రద్దుకై ఈనెల 20న జరిగే సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండే నరసింహ యాదయ్య, శంకర్, నరసింహ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### సందీప్ కుటుంబానికి..

# మూడులక్షల సాయం చేసిన మల్లారెడ్డి

**ఇటీవల నక్సలైట్లు పేల్చిన మందు పాతరలో మృతి చెందిన జవాన్ సందీప్**



**ఘట్‌కేసర్, మే 14 (నిఘా న్యూస్):** సందీప్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఇటీవల ఘట్కేసర్ నివాసి సిఆర్పిఎఫ్ ఏ ఆర్ జవాన్ తిక్క సందీప్ నక్సలైట్లు పేల్చిన ల్యాండ్ మైన్ కాల్పుల్లో వీరమరణం చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే బుధవారం ఎమ్మెల్యే మల్లారెడ్డి వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని నింపాడు. అనంతరం వారికి ఆర్థిక సహాయంగా మూడు లక్షల రూపాయలను సందీప్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి సేవ చేస్తూ సందీప్ మరణించడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. దేశ సేవలో మరణించిన వారు చరిత్రలో నిలిచిపోతారని ఆయన అన్నారు. సందీప్ ఉద్యోగారీత్యా తన బాధ్యతలు నిర్వహించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుడని అన్నారు. అతను లేని లోటు ఆ కుటుంబానికి ఎవరు తీర్చలేరని తెలిపారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా నా సహకారం ఉంటుందని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. వారికి ఎలాంటి ఆపద వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఆయన కుటుంబానికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించినటువంటి ఎక్స్ గ్రేషియా త్వరలో వచ్చేటట్టు చూసే బాధ్యత నేను తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన వారిలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఘట్కేసర్ సహకార బ్యాంకు డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మేకల నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, బండారి అంజనేయులు గౌడ్, షేక్ జాంగిర్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, బేతాళ, నర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల సత్య నారాయణ, అబ్దుల్ అజీజ్, అను భాయ్, పల్లె విజయ్ గౌడ్, రాధాకృష్ణారెడ్డి, బిజిలి సదానందం, ఎంఏ ఖలీల్, రోడ్డ యాదగిరి, సద్దాం ఎండి నజీర్, అబ్బగోని నాగరాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సోషల్ మీడియా ఎండి సిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గోల్కొండలోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ ను బుధవారం ఎమ్మెల్యే కౌసర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. స్విమ్మింగ్ పూల్ లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించాలని, ఈత నేర్పేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ విభాగం అడిషనల్ డైరెక్టర్ రెహానా తదితరులు పాల్గొన్నారు.


– గోల్కొండ, మే 14(నిఘా న్యూస్):

## నల్లకుంటలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నల్లకుంట, మే 14(నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్‌లోని స్ట్రీట్ నెంబర్ –8, బజాజ్ ఎలక్ట్రానిక్స్ వీధిలో రూ.26లక్షలతో చేపడుతున్న నూతన సిసి రోడ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డివిజన్ కార్పొరేటర్ అమృతతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం కాచిగూడ డివిజన్ లోని దశరథ్ గల్లీ, చప్పల్ బజార్ లో రూ.20 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్, వర్క్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, జలమండలి ఇంజనీర్ భావన, బిఆర్ఎస్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన బైరెడ్డి



**పాణ్యం, మే 14 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం షరీఫ్ నగర్ కు చెందిన కాశపోగు లక్ష్మిదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఐదు లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి బుధవారం అందజేశారు. షరీఫ్ నగర్ లో ఇటీవల టీడీపీ నాయకుడు కాశపోగు సంజన్న దారుణ హత్యకు గురయ్యారు. దీంతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంజన్న హత్య సమాచారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తెచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మృతుడు సంజన్న కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఈ చెక్కును మృతుడు సంజన్న భార్య, భాధితురాలు లక్ష్మిదేవికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రూ. 5 లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మృతుడు సంజన్న కుమారుడు కార్పొరేటర్ జయరాముడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షన్ రేషన్ కార్డులు మంజూరు చేయండి






కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఐ

**ఖమ్మం, మే 14(నిఘా న్యూస్):** సంపద పెంచి పేదలకు పంచుతామని చెబుతున్న ప్రభుత్వం ముందుగా సంక్షేమ పథకాలను పేదలందరికీ వర్తింపజేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాల అమలులో రాజకీయ వివక్ష తగదని ఆయన హితవు పలికారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు.అంతకు ముందు ప్రదర్శన నిర్వహించారు. కార్పోరేషన్ కార్యాలయంలో చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులకు సిపిఐ కార్యకర్తలకు నడుమ తోపులాట జరిగింది. గేట్లు ఎక్కి లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించిన సిపిఐ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో సిపిఐ కార్యకర్తలు కార్యాలయం ముందు బైఠాయించారు.ఆందోళనకారులను ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తుందన్నారు.గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు ఇతరత్రా వ్యవహారాల్లో రాజకీయ జోక్యం పెరిగిందని ప్రజలు గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వంపై ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకులకే ఇండ్లను కేటాయించడం ఏ మేరకు సమాంజసమని ఆయన ప్రశ్నించారు. నగరంలో నివసిస్తున్న పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు సంక్షేమ పథకాల అమలును వివక్షకు తావులేనివిధంగా పేదలకు అందించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు అందించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామీణ, పట్టణ పేదల నుంచి ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులకు ఇంత వరకు –మోక్షం కలుగలేదని సురేష్ ఆరోపించారు. దరఖాస్తులను సరైన రీతిలో గుర్తించక మరోసారి దరఖాస్తులు కోరారని అయిన పేదలకు ఫలితం దక్కలేదన్నారు. అద్దెలు భారంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సురేష్ తెలిపారు.వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోని పక్షంలో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, శింగు నర్సింహారావు, పోటు కళావతి,బిజి క్లెమెంట్,మహ్మద్ సలాం, తోట రామాంజనేయులు. మేకల శ్రీనివాసరావు, నగర సహాయ కార్యదర్శులు పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బండి సత్యం, లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, వరదా నర్సింహారావు కృష్ణమూర్తి, యాకూబ్, నానబాల రామకృష్ణ, శ్రావణ్, బోడా వీరన్న, చానా, జాకీర్, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మే 19న సుందరయ్య విగ్రహావిష్కరణ : సిపిఎం



**వలిగొండ, మే 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఈనెల 19వ తేదీన భువనగిరిలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జరుగు సుందరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా జరుగు అమరవీరుల కుటుంబాల ఆత్మీయ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. బుధవారం మండల పరిధిలోని గోకారం, వలిగొండ గ్రామాల్లో అమరజీవి చెర్క జగన్నాథం,అమరజీవి వేముల మహేందర్ కుటుంబ సభ్యులకు ఆహ్వానాలు అందించిన సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మొదటి పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయం భువనగిరిలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా సిపిఎం ఉద్యమాల్లో పాల్గొని అసువులు బాసిన త్యాగధనుల స్మరించుకునేందుకు, వారి ఆశయాలకు పునరంకితమై వారి స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ప్రజాసంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు మరియు ఉద్యమంలో డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో పనిచేస్తూ అమరులైన కుటుంబ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, పార్టీ నాయకులు పబ్బు నారాయణ,వేముల లక్ష్మయ్య, పబ్బు నరసింహ, పబ్బు యాదగిరి, దేశపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి విద్యార్థుల ప్రభంజనం

### యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి గోల్డ్ మెడల్ బహుకరణ



**భువనగిరి, మే 14(నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇటీవల ప్రకటించిన పీజీ(ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ) ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో 9.91 జిపిఏ మార్కులతో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థిని నారా భాను శ్రీ యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.సూర్య నారాయణ రెడ్డి అన్నారు. మరియు ఈ ఫలితాలలో సంద్ర జయంతి 9.73, గడ్డం శివప్రసాద్ 9.55, చిలుకూరి భావన9.45, మట్ట అనూష 9.45, నిమ్మని మానస 9.45 వంటి అత్యుత్తమ జి పి ఎ మార్కులు సాధించారు. వీరితోపాటు తొమ్మిది మంది విద్యార్థులు 9కంటే ఎక్కువ జీపి ఎ లు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ ఏర్పాటుచేసి మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ శాలువాతో సత్కరించి, గోల్డ్ మెడల్ మెమొంటో అందజేసి అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించడం జాగృతి కళాశాలకు ఒక మంచి సాంప్రదాయంగా మారిందని తెలియజేశారు.

డిగ్రీలోనే కాకుండా పీజీలో కూడా విద్యార్థులను యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభవంతులుగా తయారు చేయడంలో జాగృతి అధ్యాపకుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.బాలకృష్ణారెడ్డి కళాశాల కరెస్పాండెంట్ ఎస్ మల్లేశం, డైరెక్టర్ డా.కె.నాగేందర్, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి, అకాడమిక్ మిక్ కోఆర్డినేటర్ నవీన్, పీజీ హెచ్ ఓ డి బి. ఎల్మా రెడ్డి, పీజీ ఇంచార్జ్ బి సుధా అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




**బాలాపూర్, మే 14 (నిఘా న్యూస్):** నాదర్గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పది, 12వ తరగతి పరీక్షా ఫలితాలలో 100శాతం సాధించి ప్రభంజనం సృష్టించింది. ఇంటర్మీడియట్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 100శాతం ఫలితాలు సాధించి విద్యార్థులు తమ ప్రతిభ చాటుకున్నారనీ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అవిరళ కృషి, విద్యార్థులకు ఉపాధ్యాయుల నిరంతర అందదండలు ఈ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలపై నిలబెట్టిందని తెలిపారు. 2024 బి25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో 99. 2 శాతం మార్కులతో షారోన్, సమన్విత మొదటి స్థానంలో, 98.8 శాతంతో అన్విక చతుర్వేది ద్వితీయ స్థానంలో, 98.6 శాతం తో అక్షర, పాము, శ్రీపాద, నీల మాధవ్, శశాంక్ సింఘాల్ లు తృతీయ స్థానంలో నిలిచారు. పదవ తరగతిలో 235 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. గణితంలో ఒకరు, సామాన్య శాస్త్రంలో ఇద్దరు, ఆంగ్లంలో ఐదుగురు, సంస్కృతంలో ఇద్దరు, కంప్యూటర్లో 24 మంది విద్యార్థులు 100శాతం మార్కులను సాధించి విజయకేతనం ఎగురవేశారు. 90శాతం మార్కులతో 83 మంది, 80 శాతంమార్కుల పైన 150, 70 శాతంతో 205 మంది, 60 శాతంతో 235 మంది ఉత్తీర్ణులయ్యారను తెలిపారు. ఇంటర్ ఫలితాలలో కూడా అంతే ఆసక్తికరంగా ఫలితాలు వచ్చాయనీ మొత్తం పరీక్షలకు 32 మంది హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణులు సాధించడం గర్వకారణం అని పేర్కొన్నారు. డీపీఎస్ ఎప్పటిలాగే తన సత్తాను నిరూపించుకుందని అన్నారు. 89.2శాతంతో పట్టాపు సాయి అక్షయ మొదటి స్థానంతో, 88.2శాతం మార్కులతో అనుభవ్ ఆనంద్ ద్వితీయ స్థానంలో, 84.8శాతం మార్కులతో కొట్టం రిత్విక్ రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. కామర్స్ విభాగంలో 82శాతం మార్కులతో శ్రేయరాజ్ షైనీ మొదటి స్థానం, 75.4శాతం మార్కులతో కుకుమాని కీర్తన ద్వితీయ, 74 శాతం మార్కులతో యారం మహీంద్రా రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఈ ఫలితాలు విద్యార్థుల తల్లిదండ్రులకు తమకు ఎంతో ఆనందాన్నిచ్చాయని పాఠశాల ప్రధానాచార్యులు అనుపమ సక్సేన అన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్కూల్ ఛైర్మెన్ కొమరయ్య విద్యార్థులను సన్మానించి, అభినందించారు.

## నేటి నుండి వేసవి క్రికెట్ పోటీలు ప్రారంభం



**బెల్లంకొండ, మే 14 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ స్పెషల్ జిల్లా క్రికెట్, టెన్నిస్ బాల్ మహా సంగ్రామానికి సమయం వచ్చేసింది. నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కె మస్తాన్ షరీఫ్ సర్పంచ్ సముద్రం ముస్లిం యూత్ ఆధ్వర్యంలో జరుగునున్న ఆటలో జిల్లా వ్యాప్తంగా 30టిమ్‌లు పాల్గొన నున్నట్లు పోటీల నిర్వాహకులు పేర్కొన్నారు. క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ప్రారంభోత్సవానికి రాష్ట్ర టీడీపి మైనార్టీ ప్రధాన కార్యాదర్శి పిఎస్క మస్తాన్ షరీఫ్ స్థానిక తహసిల్దార్ షేక్ అష్రి పున్నిసా బేగం ఎస్సై,డి.ప్రవీణ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్.శాంతి సర్పంచ్ జ్యోతి సముద్రం గ్రామ పెద్దలు పాల్గొంటారని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఏడు లక్షల ఎల్ఓసి అందజేత

### ఆపద కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్, మే 14 (నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ అన్వర్ హుస్సేన్ కుమార్తె మొహమ్మద్ నహీయా ఫిర్దౌస్ కంటి సమస్యతో బాధపడుతున్న క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరతో బాధిత కుటుంబానికి ఏడు లక్షల ఎల్ఓసి కాపీని అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసన సభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాయినికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.

## హేమలతకు శాంతిదూత అవార్డు







**చింతూరు, మే 14 (నిఘా న్యూస్):** బలమైన దేశాన్ని నిర్మించడంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని ఒడిశా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఖంభంపాటి హరిబాబు కొనియాడారు.ప్రపంచ మాతృ దినోత్సవం పురస్కరించుకొని భువనేశ్వర్‌లో మా ఘోరో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాత్రికేయం, సామాజిక సేవ, ఆరోగ్య సంరక్షణ, మహిళా అవగాహన, విద్య, క్రీడలు తదితర రంగాల్లో అత్యుత్తమ కృషిచేసిన 10మంది మహిళలకు శాంతి దూత అవార్డు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మారుమూల మల్కనగిరిలో గృహిణిగా ఉంటూనే పాత్రికేయ రంగంలో రాణిస్తున్న ప్రముఖ జర్నలిస్ట్ గోపి పట్నాయక్ సతీమణి డబ్బీరు హేమలత శాంతి దూత అవార్డు అందుకున్నారు. ప్రధానంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో కొండ కోనల్లో సంక్లిష్ట వార్తల సేకరణలో సామాజిక చైతన్యానికి దోహదపడుతున్నందుకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహక సంస్థ మా ఘోరో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఋతుపూర్ణ మహంతి తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్, న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, అడ్వకేట్ జనరల్ పీతాంబర ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన సుగుణ బాయి



**శామీర్‌పేట, మే 14 (నిఘా న్యూస్):** శామీర్ పేట మండలంలోని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్.సుగుణ బాయి ఉద్దమర్రి, లక్ష్మాపూర్, కేశవరం, జగన్ గూడా దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనికి నిర్వహించి కొనుగోలు కేంద్రం రికార్డులు పరిశీలించారు. ఇందులో బాగంగా కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటు చేసి, దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, వడ్లు దింపుకొను సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, త్రాగునీటి ఏర్పాటు చేయాలని, ధాన్యం కొన్న వెంతనే ట్యాబ్ (ఆన్లైన్)లో రైతు వివరములు నమోదు చేయవలసిందిగా దాన్యం కొనుగోలు ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి వారికీ ధాన్యం తీసుకువచ్చే ప్రక్రియలో బాగంగా వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావలసిందిగా రైతులకు సూచించారు. తనిఖీలో భాగంగా వెంకట రమణ రైస్ మిల్ ని ఆకస్మిక తనికి నిర్వహించి రైస్ మిల్లు దాన్యం దిగుమతి రికార్డులు పరిశీలించి రైస్ మిల్లర్‌కి తగు సూచనలో ఇవ్వడం జరిగింది. ధాన్యం వచ్చిన వెంటనే దిగుమతి చేసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

### వెంకటాపురంలో ఘనంగా బ్రహ్మోత్సవాల నిర్వహణ



ఘట్‌కేసర్, మే 14 (నిఘా న్యూస్): శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం స్వామివారి ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, కొర్రముల గ్రామం మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాసం దరఖాస్తులను అందజేయండి

### అంబర్ పేట తహసిల్దార్ వీరా బాయి



**అంబర్‌పేట, మే 14(నిఘా న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారమ్‌తో పాటు ఆధార్, పాన్ కార్డ్, సంబంధిత పత్రాలను వెంటనే అంబర్ పేట మండల కార్యాలయంలో అధికారులకు అందజేయాలని తహసిల్దార్ వీరాభాయి కోరారు. బుధవారం తహసిల్దార్ మీడియాతో మాట్లాడుతూ కొందరు రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్ లైన్ దరఖాస్తు చేసుకున్నప్పటికీ సంబంధిత పత్రాలను ఇంతవరకు కార్యాలయంలో అందజేయలేదని పేర్కొన్నారు. అదేవిధంగా మరికొంతమంది దరఖాస్తుతో పాటు ఆధార్, పాన్ కార్డులను సమర్పించలేదన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు వెంటనే సంబంధిత పత్రాలతో మండల కార్యాలయానికి వచ్చి అధికారులకు అందజేయాలని తహసిల్దార్ కోరారు.

## పొన్నం అశోక్ గౌడ్ ను సన్మానించిన బార్ అసోసియేషన్



**కరీంనగర్, మే 14 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ బుధవారం కరీంనగర్ బార్ సమావేశ హాల్ కు విచ్చేసిన సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగంపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించి అశోక్ గౌడ్‌కు శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన కరీంనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజుకు పొన్నం అశోక్ గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ తను మొదట న్యాయవాది గా ప్రాక్టీస్ చేసిన బార్ కు చాల రోజుల తర్వాత రావడం, తన పాత మిత్రులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు భూక్యా రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, కొత్త ప్రకాశ్, పంజాల కుమార స్వామి, సృజన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు పిన్నింటి అశోక్, కూర శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ విక్రమ్ కుమార్, పెరుక రాజన్న, కె యాదగిరి, వేణు గోపాల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి కేసులో నిందితులకు రిమాండ్



**తూప్రాన్, మే 14 (నిఘా న్యూస్):** ఇటీవల తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో వెళుతున్న మధ్యప్రదేశ్ చెందిన మనీష్ కుమార్ పై దాడి చేసి సెల్ఫోన్ తోపాటు నగదు ఎత్తుకెళ్లిన కేసులో దుండగులు మల్లేశం (మేడ్చల్), శ్రీకాంత్ (బొల్లారం), మధు (నేరేడ్మెట్) నివాసిని బుధవారం పట్టుకుని చోరీ కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామని ఎస్సై శివానందం ఒక ప్రకటనలో తెలిపారు.

## తండ్రులను కోల్పోయిన... దుఃఖంలోనూ

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**హైదరాబాద్, మే 14 (నిఘా న్యూస్):** సీబీఎస్ఈ–2024–25 పదవ తరగతి పరీక్షల్లో హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ అకడమిక్ టాపర్లను స్కూల్ వైస్ చైర్పర్సన్ మణికొండ ప్రార్థన బుధవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో నివృత్తి సంజీవ్ బహేటి, రుషికా జక్కుల అనే ఇద్దరు విద్యార్థినిలు అనారోగ్యం కారణంగా వారి తండ్రులను కోల్పోయారని తెలిపారు. అయినప్పటికీ దుఃఖాన్ని దిగమింగి మొక్కవోని ధైర్యంతో వారు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

## హాల్ టికెట్లు ఇవ్వని యాజమాన్యాలపై చర్యలకు డిమాండ్

### కలెక్టరేట్ లో వినతి పత్రం సమర్పించిన ఎన్ఎస్‌యుఐ నేతలు



**భువనగిరి, మే 14(నిఘా న్యూస్):** భువనగిరిలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎలాంటి షరతులు లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని బుధవారం జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి కి ఎన్ఎస్‌సిఐ నాయకులు సురుపంగ చందు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సురుపంగ చందు మాట్లాడుతూ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్లాగ్ పరీక్షలకు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను తీవ్ర ఆందోళనలకు, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కళాశాలలో చేర్చుకునేటప్పుడు ఎలాంటి ఫీజులు ఉండవని కేవలం పరీక్ష ఫీజు మాత్రమే చెల్లించాలని చెప్పి నేడు అదనపు ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని, హాల్ టికెట్లు ఎందుకు ఇవ్వరు అని విద్యార్థులు యాజమాన్యాలను అడిగితే వారిపై అహంకారపు దూషణలకు పాల్పడుతున్నారని, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, విద్యార్థుల దగ్గర నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనివలన పేద విద్యార్థులు డిగ్రీ పరీక్షలకు దూరం అవుతున్నారని, వీటిపై అధికారులు దృష్టి సారించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని ఎన్ ఎస్ యు ఐ పక్షాన కోరడం జరిగింది.

## ఐస్ క్రీమ్ అమ్ముకునే వ్యక్తి పై దాడి : కేసు నమోదు

**శామీర్‌పేట, మే 14 (నిఘా న్యూస్):** ఐస్ క్రీమ్ అమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న వ్యక్తి పై గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి దాడికి పాల్పడిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మాపుర్ గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్, (29) ఐస్ క్రీమ్ వ్యాపారిగా బండి మీద గ్రామం వీధుల్లో తిరుగుతూ విక్రయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గ్రామంలోని ఒక కిరాణా షాప్ ఎదుట ఆయన తన ఐస్ క్రీమ్ బండిని పెట్టుకుని ఉండగా, నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడికి వచ్చి ఐస్ క్రీమ్ అమ్ముకునే వ్యక్తితో దురుసుగా ప్రవర్తిస్తూ ఐస్ క్రీమ్ కావాలని డిమాండ్ చేశారు. వారి ప్రవర్తనకు విసుగు చెందిన ఐస్ క్రీమ్ లు అమ్ముకునే ప్రదీప్ కుమార్ ఐస్ క్రీమ్ లు ఐపోయాయి అని చెప్పడంతో ప్రదీప్ కుమార్ పై ఆ వ్యక్తులు అసభ్య కరణమైన దుర్భాషా పదజాలంతో దూషించి, ముఖంపై పిడి గుద్దులు గుద్దారు. అనంతరం దీంతో భయపడిన బాధితుడు సమీపంలోని కిరాణా షాప్ లోకి వెళ్లగా, ఆ నలుగురు అక్కడికి వచ్చి గల్లా పట్టుకొని బయటకు లాగి, చేతులతో తీవ్రంగా దాడి చేయగా బాధితుడికి గాయాలు అయ్యాయి. తర్వాత బాదితుడు కొట్టిన వారి వివరాలు తెలుసుకొనగా వారి పేర్లు లక్ష్మాపుర్‌కు చెందిన నాగరాజు, కొత్త సాయి, ఆకాశ్, మరొక వ్యక్తి ఉన్నట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి లక్ష విరాళం

### మాజీ ఎంపిటిసి నగేష్ యాదవ్



**రాజేంద్రనగర్, మే 14(నిఘా న్యూస్):** నార్సింగి మున్సిపల్ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామం కేశవనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయానికి, లక్ష రూపాయలను కమిటీ సభ్యులకు విరాళంగా అందించిన వట్టినాగులపల్లి మాజీ ఎంపీటీసీ నగేష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. దాతలు దేవాలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## వధూవరులను ఆశీర్వదించిన బిక్షమయ్య గౌడ్



**తుర్కపల్లి, మే 14 (నిఘా న్యూస్):** తుర్కపల్లి మండల టిఆర్ఎస్ వి నాయకుడు శేఖర్ వివాహాన్ని హాజరై నూతన జంటను ఆశీర్వదించిన రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ,గొల్లగూడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాలలో శ్రీ సత్యమ్మ తల్లి ఊరేగింపు

**చంద్రగిరి, మే14 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాలలో శ్రీ సత్యమ్మ తల్లి ఊరేగింపు జాతర కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు,స్థానికులు కలిసి బుధవారం సాయంత్రం నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో, మేళతాళాలతో, డ్రమ్స్‌తో, అమ్మవారి పాటలతో పురవీధుల్లో శ్రీ సత్యమ్మ తల్లిని ఊరేగించారు.శ్రీ సత్యమ్మ తల్లి ఎంతో మహిమగల తల్లి అని భక్తుల ప్రగాఢ నమ్మకం.ప్రతి ఇంటి దగ్గర పూజలు నిర్వహించి,అమ్మవారి ఆశీస్సులు భక్తులు,ప్రజలు తీసుకున్నారు.



### ఎస్సీ, ఎస్టీ... విద్యుత్ ఉద్యోగుల

# సంఘం జెండా ఆవిష్కరణ



**రామన్నపేట, మే 14(నిఘా న్యూస్):** రామన్నపేట మండలం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహా బైక్ ర్యాలీని నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ రమేష్ మేడి ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు ఆవిష్కరణ, రాష్ట్ర సెక్రటరీ జనరల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చింతపల్లి సూర్య నారాయణ అధ్యక్షతన జేపీ గార్డెన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత దేశ కార్మిక ఉద్యమానికి, ప్రత్యేకించి నిమ్నజాతి ఉద్యోగుల సముచిత జ్ఞాన ప్రభావితానికి అంబేద్కర్ ఇలా అన్నారు. ప్రతి మానవుడు ఒక మహోత్తరమైన ఆశయం కోసం జీవిస్తూ తన మేధాశక్తి అంతా అందరికి వినియోగించాలి తన ఆశయం సిద్ధించేంత వరకు శ్రద్ధాశక్తులతో, పట్టుదలతో పనిచేయాలి. అలాంటి కార్యదీక్ష పట్టుదలతోనే ఈనాడు మానవుడు ఎన్నో విజయాలను సాదించగలుగుతున్నాడు. మానవునికి సత్ప్రవర్తన చాలా ముఖ్యం గుణవంతుడు కానివాడెంతటి విద్యావంతుడైనా నిష్ప్రయోజనమే సౌశీల్యతలేని విద్య నిరుపయోగమే. కార్మిక రంగంలో నిమ్న జాతీయులకు ప్రత్యేక సమస్యలున్నవి. అందుచేత వారు ప్రత్యేక సంఘంగా ఏర్పడి తీరాలి. తమ ప్రత్యేక సమస్యలను సంఘం ద్వారా పరిష్కరించుకుంటూ సాధారణ సమస్యలను సహచర సంఘంతో కలిసి పని పరిష్కరించుకోవచ్చు సాంఘీక పరిణామం జరగందే రాజకీయ పరిణామం జరగదు. నిమ్న జాతీయులు నేదు ఎదుర్కొంటున్న సాంఘిక, రాజకీయ, కార్మిక సమస్యల దృష్ట్యా వారు బహుముఖ పోరాటం సాధించాల్సి వుంది మన విజయం మన సంఘటిత శక్తి పైనే ఆధారపడి వున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.చంద్రయ్య,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కే.రవీందర్, కంపెనీ అధ్యక్షులు పి.ఆనంద్ బాబు, కంపెనీ ప్రధాన కార్యదర్శి జి.బీచుపల్లి,వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, అడిషనల్ సెక్రెటరీ సోమ్లా నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఆర్.సుధీర్ కుమార్, ఎస్ఏఓ కే.హరీష్ కుమార్, డిఈ చౌటుప్పల్ డిఎస్.మల్లికార్జున్ గౌడ్, డిఈ భువనగిరి ఎస్. వెంకటేశ్వర్లు, రీజినల్ ప్రెసిడెంట్ ఎమ్.ఆర్.రవిందర్, రీజినల్ సెక్రెటరీ బొట్ల రాజేశ్వర్,డివిజన్ సెక్రెటరీ ముత్యాల బిక్షపతి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి జంగయ్య, వంగాల మల్లేశం, శ్రీనివాస్, దుర్గయ్య,కే నరసింహ, యం.లింగం,కే. కృష్ణవేణి,డి అశోక్, చుక్క భాస్కర్,కే. సైదులు,డి అశోక్ కుమార్,బి కిరణ్,ఈ శ్రీనివాస్, డి.బాబు, ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పడి లేచిన కెరటం రాయల శేషగిరిరావు

### రాయల విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ



**తల్లాడ, మే 14 (నిఘా న్యూస్):** ఉన్నత విలువలతో కూడిన రాజకీయాల్లో రాణించిన గొప్ప నాయకుడు రాయల వెంకట శేషగిరిరావు అని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్గొన్నారు.బుధవారం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో అమరజీవి రాయల శేషగిరిరావు నివాసానికి తల్లాడ మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాయల అభిమానులతో కలిసి వెళ్లి ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించిన రాయల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.రాయల శేషగిరిరావు 50సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో తన ప్రధాన అనుచరుడుగా 20సంవత్సరాలు పాటు ఆయనతో అనుబంధం ఉందన్నారు. రాయల, తాను రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నామన్నారు. ఆయనకు రావాల్సిన పదవులు రాలేదనీ అయినా ఏనాడు నిరుత్సాహానికి గురికాలేదనీ ఆయన పడి లేచిన కెరటంలా ముందుకు సాగారన్నారు. ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై పని చేశారని, రైతు నాయకుడిగా రైతాంగ సమస్యలపై పోరాడి వారి గుండెల్లో చిరస్థాయిగా ఇప్పటికీ, ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తూ రైతు నాయకుడిగా, డిసిసిబి డైరెక్టర్ గా, డీసీఎంఎస్ చైర్మన్ గా ఎనలేని కృషి చేశారని తెలిపారు. రాయల ఒక తల్లాడ మండలంకు మాత్రమే పరిమితమైన వ్యక్తి కాదు,ఆయనకు జిల్లా వ్యాప్తంగా అభిమానులు ఉన్నారని,ఆయన ద్వారా ఎందరో లబ్ధి పొందినారన్నారు. రాయల లేని లోటు ఇటు కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. అనంతరం అదే గ్రామంలో కొండపల్లి చంద్రశేఖర్ ఇటీవల మరణించారు, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కూడా నామ పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాదరావు మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, వజ్రాల రామిరెడ్డి, బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు, మువ్వ మురళీధర్ రావు, నాయుడు శ్రీను, మాజీ ఎంపీటీసీ, కోపేల కనకయ్య, నూతనకల్ మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిర్లింగాల పాదయాత్రలో...

# జగ్గంపేట చేరుకున్న ముకేశ్ స్వామీజీ

### ఘనంగా స్వాగతం పలికిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల



**జగ్గంపేట, మే 14 (నిఘా న్యూస్):** జ్యోతిర్లింగాలు యాత్రలో భాగంగా ఢిల్లీ రాష్ట్రానికి చెందిన ముఖేష్ స్వామీజీ పాదయాత్ర చేసుకుంటూ గంగోత్రిలో మొదలుపెట్టి మహారాష్ట్ర కర్ణాటక తమిళనాడు ఆంధ్రలో ఉన్న జ్యోతిర్లింగం దర్శనం చేసుకుని జగ్గంపేట మీదుగా వెళుతూ వారికి మంగళవారం సాయంత్రం జగ్గంపేట లో ఉన్న భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర నిర్వహణ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి వారికి ఘన స్వాగతం పలికి మోహన్ కృష్ణా రెసిడెన్సి లో వసతి, భోజన సదుపాయం కల్పించారు. బుధవారం టిఫిన్స్ వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉదయం మళ్లీ పాదయాత్రలో ఏ ఆటంకాలు రాకూడదని వారు దిగ్విజయంగా పాదయాత్ర పూర్తి చేయాలని ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు అందించి యాత్ర దిగ్విజయంగా పూర్తవాలని సోమలమ్మ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు చేయించి వారిని సాగనంపడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ 45 సంవత్సరాల వయసులో సంసార జీవితం పక్కనపెట్టి ఆధ్యాత్మిక భగవంతుడు అనుగ్రహం కోసం తీర్థయాత్ర చేయడం జరుగుతుందని తెలియజేశారు. ముఖేష్ స్వామీజీ నాగేంద్ర చౌదరిని ఆశీర్వదించి వారు చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు హిందూ ధర్మ పరిరక్షణ కార్యక్రమం, గో సంరక్షణ కార్యక్రమలను అభినందించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. యదయాత్ర 9 నెలల క్రితం మొదలుపెట్టి ఇప్పటికి ఏడు వేల కిలోమీటర్లు ముగిసిందని ఇంకా ఎనిమిది వేల కిలోమీటర్లు యాత్ర కొనసాగుతుందని ముఖేష్ స్వామీజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చుపల్లి వీర్రాజు, మణిదీప్, రెడ్డి సాయి, అప్పలరాజు, ప్రసాద్, మోహన్ సాయి కృష్ణ రెసిడెన్సిస్టాప్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెతో సత్తా చాటుదాం

### కార్మిక చట్టాల రద్దుతో వెట్టిచాకిరి తప్పదు మద్దతు ధరపై మాట తప్పిన కేంద్రం



**కారేపల్లి, మే 14( నిఘా న్యూస్):** గ్రామీణ బంద్‌తో కార్మిక,కర్షక సత్తాచాటుదాం అని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. బుధవారం కారేపల్లిలోని సీపీఐ(ఎం) కార్యాలయం భాగం రామనర్సయ్య భవన్‌లో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై.ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ తన కార్పొరేట్ మిత్రుల కోసం ప్రజలకు రాజ్యాంగం అందించిన హక్కులను కాలరాసే ప్రక్రియకు బరితెగించారని విమర్శించారు. వందేళ్ల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా తెచ్చారని, దీంతో కార్మికులతో జీతభత్యాలు లేకుండా వెట్టి చాకిరి చేయించుకోవటానికి పెట్టుబడిదారులకు హక్కు కల్పించారన్నారు. రైతులను వ్యవసాయానికి దూరం చేసే నల్లచట్టాలు రైతు పోరాటాలతో రద్దు చేసినా వాటిని పరోక్షంగా అమలు చేయటానికి పూనుకున్నారన్నారు. రైతు పంటకు కనీస మద్దతు ధర ఇస్తామని పార్లమెంట్‌లో చట్టం చేయకుండా మాట ఇచ్చిన మోడీ మాట తప్పారన్నారు. ఆశా, మధ్యాహ్నభోజనం, అంగన్‌వాడీలను స్కీమ్ వర్కర్ల పేరుతో వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. దేశానికి మూలస్తంభాల్కెన నిర్మాణ, హమాలీ, ఇతర అసంఘటిత కార్మికులకు జీవన భరోసా కల్పించకుండా పాలకులు విఫల మవుతున్నారన్నారు. కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడావల్సిన తరుణం వచ్చిందని దానిలో భాగంగా ఈనెల 20వ తేదిన నిర్వహించే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూసీ నాయకులు తలారి చంద్ర ప్రకాష్, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జ రామారావు, తలారి దేవ ప్రకాష్, వ్యకాస మండల అధ్యక్షులు యనమనగండ్ల రవిబాబు, ఏఐటీయూసీ నాయకులు బోళ్ళ రామస్వామి, టీయుసీఐ నాయకులు దారావత్ సక్రు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి ఎస్.నాగమణి, ఆశా వర్కర్ సీనియర్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ, బిల్డింగ్ వర్కర్ అధ్యక్షులు కేలోత్ రవి, జీపీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎస్‌కె. హుస్సేన్,బోళ్ల కొమరయ్య, పాలిక తిరపయ్య, రైతు కూలి సంఘం నాయకులు సత్తిరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి కే ఉమావతి, పూనేం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్... పాఠశాల ప్రవేశాల గోడ పత్రిక ఆవిష్కరణ



**శామీర్‌పేట, మే 14 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో కల్పిస్తున్న ఉచిత విద్య కల్పిస్తూ గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గౌతమ్ పోత్రు ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు జి.కాంతమ్మ డి ఎం డబ్ల్యూ ఓ, తెలంగాణ మైనారిటీ విద్యాలయాల జిల్లా ఆర్ఎల్‌సి జితేందర్, జిల్లాల ఆయా ప్రిన్సిపల్స్ ఆధ్వర్యంలో 2025 - 26విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల ప్రక్రియకు సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో కల్పిస్తున్న ఉచిత విద్య హాస్టల్ వసతి, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగింది. కావున ఇట్టి అవకాశాన్ని మైనార్టీ విద్యార్థులు తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలియజేశారు. జిల్లా పరిధిలోని ఎనిమిది గురుకుల పాఠశాలలో ఐదు నుండి పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఎంపీస్ /బీపీసీ/ ఎంఈసి /సిఇసి కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అందులో త్వరగా చేరాలని సూచించారు.

## విద్యార్హతతో సంబంధం లేకుండా ఆర్థిక అభివృద్ధి

### బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేత



**మేడిపల్లి, ఏప్రిల్ 14(నిఘా న్యూస్):** మహిళలు విద్యార్హతతో సంబంధం లేకుండా ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు మేకప్ కోర్స్ ఎంతగానో దోహదపడుతుందని సీనియర్ సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్, రేడియంట్ అకాడమీ ఫౌండర్ లక్ష్మీ అనుమకొండ తెలిపారు. మేడిపల్లిలోని రేడియంట్ అకాడమీ లో మేకప్ పూర్తి చేసుకున్న యువతులకు బుధవారం ఆమే కోర్స్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికాభివృద్ధి లేక ఎన్నో కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని, చదువు లేదని ఉద్యోగాలు రాలేదని నిరాశ పడకుండా మేకప్ కోర్స్ నేర్చుకుని ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఆమె తెలిపారు. మేకప్ కోర్స్ లో నైపుణ్యత ఉన్నప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని చెప్పారు. మహిళలు నిరాశ, నిస్పృహకు గురి కావద్దని పురుషులకు దీటుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించడంలో భాగస్వామి కావాలనే లక్ష్యంతోనే మేకప్ కోర్సులో శిక్షణ యిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కోర్సు పట్ల ఆసక్తిని పెంచుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## ఘనంగా బీర్ల శంకర్ జన్మదిన వేడుకలు




**యాదగిరిగుట్ట, మే 14 (నిఘా న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదాపురం గ్రామ మాజీ సర్పంచ్ బీర్ల శంకర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సన్నిధి హోటల్లో కేక్ కట్ చేశారు. వారి తమ్ముడైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సన్మానించారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ఆలేరు ఏఎంసి,మాజీ చైర్మన్ శంకర్ నాయక్ తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాడ, భాస్కర్ రెడ్డి, తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అయినాల మహేందర్ రెడ్డి యాదగిరిగుట్ట పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి భరత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దడిగే పరుశరాములు బీర్ల శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హేమలతకు శాంతిదూత అవార్డు





**చింతూరు, మే 14 (నిఘా న్యూస్):** బలమైన దేశాన్ని నిర్మించడంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని ఒడిశా రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఖంభంపాటి హరిబాబు కొనియాడారు.ప్రపంచ మాతృ దినోత్సవం పురస్కరించుకొని భువనేశ్వర్ లో మా ఘోరో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాత్రికేయం,సామాజిక సేవ, ఆరోగ్య సంరక్షణ, మహిళా అవగాహన, విద్య, క్రీడలు తదితర రంగాల్లో అత్యుత్తమ కృషిచేసిన 10 మంది మహిళలకు శాంతి దూత అవార్డు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మారుమూల మల్కనగిరిలో గృహిణిగా ఉంటూనే పాత్రికేయ రంగంలో రాణిస్తున్న ప్రముఖ జర్నలిస్ట్ గోపి పట్నాయక్ సతీమణి డబ్బీరు హేమలత శాంతి దూత అవార్డు అందుకున్నారు. ప్రధానంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో కొండ కోనల్లో సంక్లిష్ట వార్తల సేకరణలో సామాజిక చైతన్యానికి దోహదపడుతున్నందుకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహక సంస్థ మా ఘోరో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఋతుపూర్ణ మహంతి తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్, న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, అడ్వకేట్ జనరల్ పీతాంబర ఆచార్య తదితరులు పాల్గొన్నారు.



ఏసీపీ రమేష్ కూతురు హర్షిత రవితేజ వివాహ వేడుకలు హాజరై నూతన వధువులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. కార్యక్రమంలో మదర్ డైరీ,చైర్మన్ మధుసూదన్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ శంకర్ నాయక్ చాడ భాస్కర్ రెడ్డి యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలే, మహేందర్ గౌడ్, బల్ల, యాదవ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

– హైదరాబాద్, మే 14 (నిఘా న్యూస్):

## యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

### ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, మే 14 (నిఘా న్యూస్):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్‌ను కేంద్రం నియమించింది. ఏప్రిల్ 29న ప్రీతి సుదన్ పదవీకాలం ముగిసిన తర్వాత యూపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో తాజాగా అజయ్ కుమార్‌ను యూపీఎస్సీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 1985 నాటి ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అజయ్ కుమార్‌ది కేరళ క్యాడర్. 2019 ఆగస్టు 23 నుంచి 2022 అక్టోబర్ 31వరకు రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు ఇతర పరీక్షలను యూపీఎస్సీ నిర్వహించే విషయం తెలిసిందే. యూపీఎస్సీకి ఓ ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇక, యూపీఎస్సీ ఛైర్మన్‌ను ఆరేళ్ల కోసం అపాయింట్ చేస్తారు. లేదా ఆ వ్యక్తి వయసు 65 ఏళ్లు దాటకుండా ఉండాలి.

## వైసీపీకి మరో బిగ్ షాక్..!

### మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ రాజీనామా

**రాయచోటి, మే14 (నిఘా న్యూస్):** వైఎస్ఆర్ సీపీకి మరో ఎదురు దెబ్బ తగిలింది.ఏపీలో ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు ఇదివరకే పార్టీని వీడారు. తాజాగా వైసీపీకి మరో ఎమ్మెల్సీ రాజీనామా చేశారు. ఏపీ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం వైఎస్ఆర్సిపి కి రాజీనామా చేశారు.మరోవైపు ఎమ్మెల్సీ పదవికి సైతం ఆమె రాజీనామా చేశారు, ఈ మేరకు మండలి చైర్మన్ కు లేఖ సైతం రాశారు. వ్యక్తిగత సిబ్బంది ద్వారా తన రాజీనామా లేఖను మండలి చైర్మన్ కు ఆమె పంపినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో 2020 జూలై లో ఎమ్మెల్సీగా జాతీయ ప్రాణం ను గవర్నర్ నామినేట్ చేశారని తెలిసింది. రాయలసీమలోని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన జకియాఖానం గత కొంతకాలం నుంచి వైసీపీలో అసంతృప్తిగా ఉన్నారు. ఇదివరకే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. తాజాగా జకియా ఖానం సైతం రిజైన్ చేయడంతో రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీల సంఖ్య ఆరుకు చేరింది.

## భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

### చైనా ప్రభుత్వ అధికార మీడియా ఖాతాల నిషేధం

**న్యూఢిల్లీ, మే14 (నిఘా న్యూస్):** భారత సాయుధ బలగాలపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. చైనా ప్రభుత్వ అధికార మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్, జిన్హువా కు చెందిన ఎక్స్ ఖాతాలను నిషేధించింది.ఈ సందర్భంగా, చైనాలోని భారత రాయబార కార్యాలయం ఇటీవల వాటిని తప్పుడు వార్తల ప్రచారం చేయొద్దని హెచ్చరించినా, అవి తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని కొనసాగించడంతో ఈ చర్య తీసుకుంది. పాకిస్థాన్ అనుకూల ఖాతాలు మరియు కొన్ని అంతర్జాతీయ మీడియా వేదికలు భారత రాఫెల్ యుద్ధ విమానం కూల్చివేశారన్న తప్పుడు వార్తను వైరల్ చేయగా, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందం దానిని తప్పుడు సమాచారం అని ఖండించింది. పాకిస్తాన్ ప్రచారం చేసిన ఫోటో 2021లో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కూలిన మిగ్-21 కు సంబంధించినదని అధికారికంగా స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల పేర్ల మార్పుపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందన ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు చైనా నకిలీ పేర్లు పెట్టడాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. "అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి విడదీయరాని భాగం" అని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ు "చైనా ఎన్నిసార్లు పేర్లు పెట్టినా వాస్తవం మారదు" అని పేర్కొన్నారు.

## మసూద్ అజార్‌కు రూ.14 కోట్లు నష్టపరిహారం

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ, మే 14 (నిఘా న్యూస్):** భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసి విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో అనేక మంది టెర్రరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ ఫ్యామిలీకి చెందిన 14 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందజేస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటన చేశారు. ఈ ప్రకారం, మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం వచ్చే అవకాశముంది. వైమానిక దాడుల్లో తన సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మరదలు, మరో ఐదుగురు చిన్నారులు మృతిచెందినట్లు మసూద్ అజార్ ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ ఫ్యామిలీలో ప్రస్తుతం అతనొక్కడే బ్రతికి ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో ప్రాణాలు కోల్పోయిన ఆ 14 మందికి అతనే వారసుడు కాబట్టి, పాకిస్థాన్ ప్రభుత్వం ఇచ్చే రూ. 14 కోట్లు అతనికే దక్కుతాయని అంచనా వేస్తున్నారు.

# టిడిపిలోకి చేరిన వైసిపి నాయకులు

### పాత గూటికి చేరుకున్న కొంగర కుటుంబ సభ్యులు



**నందికొట్కూరు, మే 14 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. కొంగర అయ్యన్న ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కొంగర అయ్యన్న రాజేష్ రవీంద్ర. శేఖర్ దానం ఆంజనేయులు సుంకన్న నాగన్న నాగశేషులు చిట్టెన్న అయ్యన్న ఏసన్న శేఖర్. లను బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొణిదేల బస్టాండ్ నుండి ఎస్సీ కాలనీ వరకు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ, భాజా భజంత్రీలతో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొణిదెల గ్రామంలోని మాలపేట, మాదిగపేటకు రెండు ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఎంపీ బైరెడ్డి శబరితో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్మశాన వాటిక ఇబ్బందిగా ఉందని ఉన్నతాధికారులతో చర్చించి స్మశాన వాటిక ఇబ్బందులు లేకుండా చూస్తానని చెప్పడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఇండ్లు కట్టుకోండి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి నాగుటూరు సుధాకర్ రెడ్డి చల్ల వెంకట్రెడ్డి లక్ష్మీ రెడ్డి శేఖర్ రెడ్డి తారేష్ ఏనుగుల మద్దిలేటి కట్టుబడి శ్రీనివాసులు పొతులపాడు శివానందరెడ్డి చల్ల రామిరెడ్డి కుర్వ శివన్న తెలుగు శ్రీనివాసులు మాల గోపాల్ గుట్టపాడు ఆంజనేయులు. స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



### ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చును త్వరలో వెల్లడిస్తాం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి

**ఎర్రుపాలెం, మే 14(నిఘా న్యూస్):** రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికి వేళల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం మధిర నియోజకవర్గము ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కల తో సహా త్వరలో వెల్లడిస్తాం అన్నారు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసారు, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖకు 11,600 కోట్లు ఖర్చు పెడుతున్నాము రాబోయే రోజుల్లో వైద్య రంగానికి మరింత నిధులు కేటాయిస్తాం అన్నారు.ఇల్లు ఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వివరించారు.ప్రజా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం అన్నారు.మొదటి సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మిస్తున్నామని, ఇ 0దుకు 22,500 కోట్లు కేటాయించాం అన్నారు.అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్తు, పామ్ ఆయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామని వివరించారు. రాజీవ్ యువ వికాసం ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు.

## పేకాట శిబిరంపై దాడి ఆరుగురి అరెస్టు

**దమ్మపేట, మే 14 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం బాలరాజు గూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ దమ్మపేట పోలీస్ సంయుక్తంగా దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారి దగ్గర నుండి రూ.17,500 నగదు ఐదు మోటార్ సైకిల్‌లు, ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీన పరచుకున్నారు. మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్టు ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు ,కోడిపందాలు, పేకాట వంటి జూద స్థావరాలు నడపడం గాని, ఆటలు ఆడటం కాని చేస్తే వారిపైన చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుష్కలంగా మందుల నిల్వలు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, మే 14 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసే ఔషధాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు కావలసిన ఔషధాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఔషధాలు నిల్వ ఉంచు కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ పర్యటించి, ఔషధాల నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లతో, సంబంధిత వైద్య సిబ్బందితో సమన్వయంగా ఉండాలని ఔషధాల నిల్వ కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వారిగా వారికి అవసరమగు ఔషధాలు నివేదిక రూపంలో పంపించిన దాని ప్రకారం ఔషధాలను సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులను పర్యటించి ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. చిన్నారులందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి. శ్రీనివాసులు ఉన్నారు.

## వేములవాడలో వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛదంగా బంద్

- వేముల వాడ ఆలయం వివాదంపై బంద్ కు పిలుపు
- అందరితో చర్చించండంటూ మంత్రి దిశానిర్దేశం

**వేములవాడ, మే 14 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే శంకుస్థాపన చేసింది. పనులు కూడా ప్రారంభించింది. దాదాపు.. రెండెళ్ల వరకు కూడా భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం ఉండదు. అయితే.. పూజాలు, అభిషేకాలు మాత్రం జరుగుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ క్రమంలో రాజన్న ఆలయం డెవ్ లప్ మెంట్ పనుల్ని స్వాగతిస్తునే.. మరోవైపు స్థానిక ప్రజలు, భక్తులు.. రెండెళ్ల పాటు స్వామి వారి దర్శనం కల్పించకుండా ఉండే నిర్ణయంను వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఇది తమ మనోభావాలకు చెందిన అంశమన్నారు. ఈరోజు వేముల వాడ వ్యాప్తంగా వ్యాపారులు, భక్తులు, స్థానికులు బంద్ ను పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేముల వాడలో ఎక్కడికక్కడ శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు గట్టి బందో బస్తు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా.. వేముల వాడ వివాదంపై తాజాగా... మంత్రి కొండా సురేఖ రియాక్ట్ అయ్యారు. రాజన్న దేవాలయ కమిషనర్, ఈవో ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయం విస్తీర్ణం పెంపుపై అపోహాలపై చర్చించారు. కేవలం భక్తుల సౌకర్యం కోసమే.. ఆలయం విస్తీర్ణం పెంపును చేపట్టామని దేవాలయ అధికారులు స్పష్టం చేశారు. ఆలయం విస్తీర్ణంపై ప్రజల్లో ఉన్న అపోహల్ని తొలగించి, అన్ని వర్గాల ప్రజలతో చర్చించాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## కడప జిల్లాలో తీవ్ర విషాదం

### చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు

**కడప, మే 14 (నిఘా న్యూస్):** వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుందీ విషాదం. ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి. దీంతో వెంటనే అధికారులకు సమచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమధ్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఏడుస్తున్న ఆ బాలుడిని తీసుకుని మరొక బాలుడు వెనుతిరిగారు. దీంతో వారిద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



### కమీషన్ల కోసం కాళేశ్వరం చేపట్టిండు

### రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన ఘనుడు కేసీఆర్

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్

**కారేపల్లి, మే 14( నిఘా న్యూస్):** కేసీఆర్ కుటుంబం పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకతిన్నదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆరోపించారు. బుధవారం కారేపల్లి మండలంలో పైలట్ ప్రాజెక్టులో ఎంపికైన కొత్తతండా గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మాట్లాడుతూ 2014లో కేసీఆర్ రుణమాఫీ అంటూ నాల్గు దఫాలుగా చేశారని అ మాఫీ పైకం బ్యాంకుల్లో పెరిగిన వడ్డీలకే సరిపోయిందన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చి రుణమాఫీ చేయకుండానే దిగిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.2లక్షల లోపు రుణమాఫీ చేపట్టిందని దానిలో భాగంగా 25లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. రూ.2లక్షలకు పైగా ఉన్న రైతుల రుణమాఫీ పై సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన చేస్తున్నారన్నారు. కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని రూ.8లక్షల కోట్ల అప్పులపాలు జేశారన్నారు.గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను సైతం అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత కేసీఆర్ ది అన్నారు. వైరా నియోజక వర్గంలో పోడు రైతులకు 5వేల బోర్లు వేయించి, పోడు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. సింగరేణి మండలంలో పైలట్ విలేజ్ కొత్తతండాతో కలిపి 400 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, పైలట్ ప్రాజెక్టు క్రింద 13 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. మండలంలో రాజీవ్ యువ వికాస్ కింద నిరుద్యోగ యువత 3,670 మంది ధరఖాస్తు చేసుకున్నారని, అర్హులైన అందరికి రాజీవ్ యువ వికాస్ కింద రుణాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్, డీటీ కళష్ణయ్య. ఏఓ బట్టు అశోక్‌కుమార్, హౌసింగ్ డీఈ సాయిరాంరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నరసింహారావు, ఎంపీఓ రవీంద్రప్రసాద్, ధరావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# మరో ఆరు నెలల్లో... కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం

- ఢిల్లీ స్థాయిలో కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య రాజీ కుదిరింది
- భారత్‌లో కమ్యూనిస్టులకు కాలం చెల్లింది
- అంతర్జాతీయ వాదాన్ని వీడి తిరంగా యాత్రకు స్వాగతం పలకండి
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్

**హైదరాబాద్, మే 14 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు, కేటీఆర్ నేతృత్వంలో పనిచేస్తున్నాను అన్న వ్యాఖ్యలపై బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల పాలనంతా కేసీఆర్ ఆధ్వర్యంలో సాగిందనేది స్పష్టంగా ఉండగా, ఇప్పుడు అకస్మాత్తుగా ఈ ప్రకటన ఎందుకు వచ్చిందన్నది సమాజం ఎదురు చూస్తున్న అంశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ విలీనంలో భాగంగానే డీల్ కుదిరిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూన్ 2 లేదా డిసెంబర్ 9 తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల విలీన ప్రక్రియ తథ్యమని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి మార్పు కూడా జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. కవిత కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ న్యాయవాదిని రాజ్యసభకు పంపడం, రెండు పార్టీల మధ్య అంతర్గత ఒప్పందాన్ని స్పష్టంగా చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత క్రమంలోనే వివిధ కేసుల్లో విచారణ కమిటీలు మందకొడిగా ఎలా సాగుతున్నాయో ప్రజలందరు చూశారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ప్రశంసిస్తూ, పాక్‌ను ప్రపంచ దేశాల ముందు ఒంటరిగా నిలబెట్టేలా భారత్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. దేశ భద్రత విషయంలో కూడా కమ్యూనిస్టు పార్టీలు స్పష్టత లేకుండా, మౌనం పాటించడం, విదేశీ నినాదాల వెంట నడవడం తగదన్నారు.



కమ్యూనిస్టుల కాలం గడిచిపోయిందని విమర్శించారు. కుల, మత, ప్రాంతీయ వాదాలకు భిన్నంగా దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ 'తిరంగా యాత్ర'లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వాదమే తమ విధానం అనేలా రష్యాకి దాసోహమనడం, చైనాకి బాసటగా ఉండటం, వియత్నాం కోసం జెండా ఎత్తేటువంటి చర్యలు ఇప్పటికైనా కమ్యూనిస్టులు మానుకోవాలని ప్రభాకర్ సూచించారు. కేవలం బిజెపి విమర్శించాలి, బిజెపిని ఓడగొట్టాలి అనేదానిపైనే కమ్యూనిస్టులు చర్చలు, తీర్మానాలు, నిర్ణయాలు చేసి మద్దతు కూడగట్టినా కమ్యూనిస్టు పార్టీలను బంగాళాఖాతంలో కలిపింది బిజెపినే అని ప్రభాకర్ పేర్కొన్నారు. కాలం చెల్లిన కమ్యూనిజానికి ఈ దేశంలో స్థానం లేదు. కాబట్టి అటక్ నుంచి కటక్, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుల, మత, ప్రాంతాల భేదాలను వీడి తిరంగా యాత్రను ఆహ్వానించాలని ప్రభాకర్ కోరారు.



# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో రాణించాలి

### క్రీడా దుస్తుల పంపిణీ చేసిన హేమంత్ కుమార్

**కర్నూలు, మే 14 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లాలో ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు జరగబోయే రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొనే కర్నూలు క్రీడాకారులకు జిల్లా కేంద్రంలోని బాస్కెట్ బాల్ క్రీడా మైదానంలో హేమంత్ కుమార్ (బిఎస్ఎన్ఎల్) క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని క్రీడాకారులకు ప్రోత్సహించడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని , క్రీడల వలన ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందని బాస్కెట్బాల్ ఆడడం వలన విద్య ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు ముస్తహీర్, దాదాభాష తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



**వలిగొండ, మే 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెము గ్రామం భీమలింగం కత్వ వద్ద బుధవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమయింది. అని స్థానిక ఎస్సై వి యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బీర సురేష్ (40) భువనగిరి పట్టణం సింగన్నగూడెంకు చెందిన వ్యక్తిగా గుర్తించామని అన్నారు. మెడ శరీర భాగాలపై గాయాలు ఉన్నట్లు తెలిపారు. సంగెం గ్రామ పంచాయతీ సెక్రెటరీ కుకుంట్ల జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై యుగేందర్ తెలిపారు.

## క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం కోసం

# నిరంతర పోరాటం

### రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

**రైల్వే కోడూరు, మే 14 (నిఘా న్యూస్):** రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న క్షేత్రస్థాయి పోరాటాలతోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, సమస్యలు పరిష్కరించబడతాయని, ఆర్‌సిపితో నడుస్తామని నేతలు తీర్మానించారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి పార్టీ అన్నమయ్య జిల్లా కన్వీనర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా దాసరి జయచంద్రను ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దాసరి జయచంద్ర ఆధ్వర్యంలో 100 మంది ఆర్సీపీలో చేరారని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి తెలిపారు. బుధవారం రైల్వేకోడూరు ఆర్ఎస్ రోడ్డు లోని సమిష్టి హై స్కూల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటైన రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంత అభివృద్ధి కోసం, పేదలు దళిత గిరిజనులు, మహిళలు విద్య వైద్యం ఉపాధి కల్పన కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తుందని, ఆయన తెలిపారు. మంగంపేట కోడూరు పరిసర ప్రాంతాలలో వ్యవసాయ పరిశ్రలు నెలకొల్పి నిరుద్యోగులను ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు దాటినా పేదలు ఇంటి స్థలంకోసం, వ్యవసాయ భూమి కోసం, స్మశానం కోసం అధికారుల చుట్టూ తిరగడం ఎంతో బాధాకరమని అర్హులైన వారందరికీ కూటమి ప్రభుత్వంలో ఇంటి స్థలాలను వ్యవసాయ భూములను తక్షణమే మంజూరు చేయాలని కోరారు, మాధవరపాడు దళిత గ్రామంలో స్మశానానికి రహదారి లేదని దీనిని వెంటనే ఏర్పాటు చేయాలని స్థానిక తాసిల్దార్ వారిని కలిసి వినతి పత్రం అందజేశామ న్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక సమస్యల కోసం పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మక్బుల్ భాష, దాసరి జయచంద్ర, లక్ష్మీదేవి, తస్లీమ్, ప్రసాద్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అడిగినంత ఇవ్వకుంటే ఇళ్లు కూల్చివేస్తా..!

### మున్సిపల్ ఉద్యోగినని బెదిరింపులకు పాల్పడిన తుల్జాసింగ్‌పై కేసు నమోదు

**ఉప్పల్, మే 14 (నిఘా న్యూస్):** అడిగినంత ఇస్తేనే ఇల్లు ఉంటుంది లేకుంటే కూల్చివేస్తామంటూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న ఓ వ్యక్తిపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఇటీవల ఉప్పల్ మెయిన్ రోడ్ లోని మహంకాళి టెంపుల్ ఎదురుగా ఇంటి నిర్మాణం చేస్తున్న ఉప్పల్ భరత్ నగర్ కి చెందిన రామరాజు గౌడ్ ను డబ్బులు ఇవ్వాలంటూ ఓ వ్యక్తి ఫోన్ చేశారు. బిల్డింగ్ పత్రాలు,లక్ష రూపాయలు తీసుకొని జిహెచ్ఎంసి ఆఫీస్ కు రావాలని లేకుంటే ఇల్లు కూల గోట్టిస్తానని హు కుమ్ జారీ చేశారు. పలు మార్లు ఫోన్ చేసిన అతని పై ఆరా తీశారు. ఫోన్ చేసిన నెంబర్ పై ఆరా తీయగా అతని పేరు తుల్జా సింగ్ గుర్తించారు. అలాంటి వ్యక్తి జిహెచ్ఎంసిలో ఎవరూ లేకపోవడంతో ఇంటి యజమాని కుమారుడు నవీన్ గౌడ్ ఉప్పల్ పోలీసులు ఆశ్రయించారు. భరించలేని యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎవరా తుల్జా సింగ్ ఎందుకు ఫోన్ చేశారు అన్న కోణంలో ఉప్పల్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. తుల్జా సింగ్ ఓ ప్రజా ప్రతినిధి దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఖైరతాబాద్ లో ఇలాగే ఓ యజమానిని బెదిరించిన వైనం ముఖ్యమంత్రి దాకా వెళ్లినట్లు తెలుస్తోంది.



## నిన్న మిస్ అయ్యారు

# నేడు శవాలై తేలారు

- నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి
- నిర్మాణ దశలో ఉన్న కుల సంఘ భవనం



**ఉప్పల్, మే 14 (నిఘా న్యూస్):** భవన నిర్మాణం పిల్లర్ గుంతలో పడి ఇద్దరు మైనర్ బాలురు దుర్మరణం పాలైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన సుజాత, వెంకటేష్ దంపతులు బతుకుదెరువు కోసం హైదరాబాద్ కి వచ్చి ఉప్పల్ కురుమ నగర్ లో ఉంటున్నారు. వీరికి ముగ్గురు సంతానం వారిలో ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు మణికంఠ (15), రెండో కుమారుడు అర్జున్ (8) ఒక కూతురు ఉన్నారు. మంగళవారం ఇద్దరు పిల్లలు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఉప్పల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం అర్ధరాత్రి దాటాక ఫిర్యాదు చేశారు. బుధవారం ఉదయం స్థానికులు గుంతలో తేలుతున్న మృతదేహాలను చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సీఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్ఐలు వీరితో పాటు హైడ్రా అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భగాయత్‌లో కుల సంఘాల భవనానికి కేటాయించిన భూమిలో భవన నిర్మాణం జరుగుతున్న గుంతలో ఇద్దరు పిల్లల మృతదేహాలు లభ్యమయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు చిన్నారులు ఈతకు వచ్చి మరణించారా, మరి ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శాంతి చర్చల కోసం...

# మరోసారి మావోల లేఖ

**చింతూరు, మే 14 (నిఘా న్యూస్):** భారతదేశవాసులకు, ప్రజాస్వామికవాదులకు, శాంతికాములకు, అంతర్జాతీయ విప్లవ, ప్రజాస్వామిక శక్తులకు పార్టీ ఒక ప్రకటనలో విన్న వించారు. మా పార్టీ కేంద్రకమిటీ తరపున నేను ప్రజా సమస్యల పరిష్కారానికి సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాల్సిందిగా ఏప్రిల్ 25న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ 2వ ప్రకటన విడుదల చేసాను. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెంటనే అనుకూలంగా ప్రతిస్పందించడం ఆహ్వానించదగిన అంశం. కానీ కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి గానీ, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి గానీ వచ్చిన వ్యతిరేక ప్రతిస్పందన చింతనీయంగా ఉంది. కాల్పుల విరమణ ప్రసక్తే లేదనీ, మావోయిస్టులు ఆయుధాలు విడిచిపెట్టకుండా వారితో శాంతి చర్చలు జరిపే అవకాశం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఛత్తీస్ గఢ్ ఉపముఖ్యమంత్రి- రాష్ట్ర హోంమంత్రి విజయ్ శర్మ ప్రకటించారు. ఎటువంటి షరతులు లేకుండా శాంతి చర్చలు జరపడానికి ప్రభుత్వం సిద్ధమని విజయ్ శర్మ పదే పదే చేసిన ప్రకటనలకు భిన్నంగా కాల్పుల విరమణ ప్రకటించకుండానే మావోయిస్టులు ఆయుధాలు విడిచిపెట్టాలని షరతు పెట్టారు. నిజానికి మా పార్టీ నాయకత్వంలో విప్లవోద్యమం తెలంగాణ, ఛత్తీస్ గఢ్ లకు పరిమితమైలేదు. దేశవ్యాప్తంగా దాదాపు 16 రాష్ట్రాల్లో మా పార్టీ పని చేస్తోంది. అందువల్ల శాంతి చర్చల విషయంలో కేంద్ర ప్రభుత్వ హోంమంత్రి గౌరవనీయులు అమిత్ షా ప్రతిస్పందించాల్సి వుంది. ఆయన ప్రతిస్పందిస్తే ఉపయోగం ఉంటుంది.

మా పార్టీ 2002 నుంచే శాంతి చర్చల పట్ల తన వైఖరిని ప్రకటిస్తూ వచ్చింది. 2004లో ప్రజల, ప్రజాస్వామికవాదుల డిమాండ్ మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మా పార్టీతో చర్చలు జరిపినప్పటికీ వాటిని చివరి వరకు కొనసాగించకుండా చర్చల నుంచి ఏకపక్షంగా వైదొలిగింది. ఆనాడు ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే పరిమితమైంది. కానీ 2010లో దేశంలోని పౌరసమాజం, ప్రజాస్వామికవాదుల విజ్ఞప్తి మేరకు మా పార్టీ కేంద్రకమిటీ వైపు నుంచి కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి చర్చల కోసం కృషి చేస్తున్న మా పార్టీ అధికార ప్రతినిధి కామ్రేడ్ ఆజాద్ ను కుట్రపూరితంగా పట్టుకుని హత్య చేసింది. ఈ చర్చల ప్రక్రియలో భాగంగానే పశ్చిమ బెంగాల్ లో మా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ రాంజీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేసాయి. శాంతి చర్చల ప్రక్రియను భగ్నం చేసాయి ఆయన ఆరోపించారు. ఆనాటి నుంచి ఈ విధంగా హత్యా కాండ కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించాల్సిందిగా దేశవాసులకు, ప్రజాస్వామికవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం. నిజానికి తుపాకులు పట్టుకునే వారిని కాల్చిచంపే అధికారాన్ని ఏ చట్టమూ ప్రభుత్వానికి ఇవ్వలేదు. ఈ వాస్తవాన్ని వారు కప్పిపెట్టేందుకు, సత్యాన్ని తలకిందులు చేసేందుకు పడరాని పాట్లు ఎందుకు పడుతున్నారో వారికే తెలియాలి, కానీ ఇందులో వారు ఎన్నడూ సఫలం కాలేరన్నారు.

ఇక తాము ఆయుధాలను వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసే విషయానికి వస్తే ఈ విషయంపై మా పార్టీలో ఏ ఒక్కరో నిర్ణయం తీసుకోలేరు. మా పార్టీ ప్రజాస్వామికంగా పని చేసే పార్టీ. ఆపరేషన్ కగార్ లో లక్షలాది మంది పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలు మా ఉద్యమ ప్రాంతాలను చుట్టిముట్టి వున్న స్థితిలో మా పార్టీలో కనీసం కోర్ అయినా సమావేశమై ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. అందువల్లనే సమయావధితో కూడిన కాల్పుల విరమణను నేను ప్రతిపాదించాను.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com